

## జిల్లా న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)గద్వాలలోని కోర్టు సముదాయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి, అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి (ఎఫ్ ఏసి) ఎస్. రవికుమార్ ను ఆయన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రిజ్వాన్ బాషా షేక్ కు ఈ సందర్భంగా న్యాయమూర్తి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ని కలిసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



గద్వాల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)జోగుళాంబ గద్వాల్ జిల్లా నూతన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎస్పీ కలెక్టర్ ని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ బాలికల పాఠశాలలో పరదలను అందజేసిన డాక్టర్ ఫరాజ్, డాక్టర్ మాజ్, హాజీ కలిమ్



గద్వాల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) గతంలో డాక్టర్ అబుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాలకు సందర్శించడం జరిగింది. ఆరోజు విద్యార్థినిలు నేలపై కూర్చుని చదువుకుంటున్న పరిస్థితిని గమనించి పాఠశాలకు పరదలను అందజేస్తాము అని అన్నాము. కావున మాట ఇచ్చిన ప్రకారం శనివారం గద్వాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినిలకు హెడ్మాస్టర్ జహిరుద్దీన్ చేతుల మీదగా పరదలను డాక్టర్ ఫరాజ్, డాక్టర్ మాజ్, హాజీ కలిమ్ అందజేశారు.వీరి వెంట గద్వాల వడ్డెర సంగం అధ్యక్షులు పరుశరాం,

ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జయరాములు, శెట్టి ఆత్మకూర్ మైనార్టీ ప్రెసిడెంట్ మాసూమ్ఉన్నారు.

## గ్రామాభివృద్దే లక్ష్యంగా పనులు ప్రారంభించిన మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు



గద్వాల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) గ్రామభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు శనివారం పేర్కొన్నారు. గద్వాల ఎమ్మెల్యే సహకారంతో మండలంలోని కేటిదొడ్డి గ్రామంలో గల ఊర వాగు వద్ద వ్యవసాయ పొలాలకు వెళ్లే బాట కోసం రూ. 3లక్షల ప్రత్యేక నిధులతో మట్టి రోడ్డు పనులను మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, గ్రామ సర్పంచ్ నారాయణ, మండలాధ్యక్షుడు ఉరుకుంటు, గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప సర్పంచు పెద్ద వీరన్న గౌడ్, వార్డు మెంబర్లు, జంగిలప్ప, ఉల్లిగప్ప, పరశురాముడు, సీనియర్ నాయకులు యుగంధర్ గౌడ్, కొండయ్య, శేషాద్రి, పంచాయతీ రాఘవేంద్ర,

# వెలుగుమట్ల బాధితులకు బీఆర్ఎస్ సహాయ చర్యలు

• ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో భోజనాలు పంపిణీ



ఖమ్మం ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల రెవిన్యూ గ్రామంలో భూధాన్ భూమిలో ప్రభుత్వం తొలగించిన గుడిసె వాసులకు బీఆర్ఎస్ పార్టీ ద్వారా సహాయ కార్యక్రమాలు ప్రతి రోజు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పునరావాస కేంద్రాలైన అంబేద్కర్ భవన్, టిటిడిసి కేంద్రాల్లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో శనివారం బాధితులకు అందజేశారు. ప్రభుత్వం తమ గుడిసెలు తొలగించి, పునరావాస కేంద్రాలకు తరలించి తమకు మంచినీళ్లు భోజనాలు కూడా అందించడం లేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని స్థితిలో.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బాధితులే స్వయంగా మెసేజ్ లు పంపిస్తున్నారు. కేటీఆర్ ఆదేశం మేరకు ఎంపీ రవిచంద్ర ముందుకు వచ్చి తన సిబ్బంది, బీఆర్ఎస్ నగర పార్టీ ద్వారా వెలుగుమట్ల బాధితులకు భోజనాలు దగ్గరుండి వడ్డించారు. గూడు చెదిరి, దిక్కుతోచని పక్షుల్లా మిగిలి మిగిలిపోయిన తమకు కడుపునిండా భోజనం పెడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి, ఎంపీ రవిచంద్ర కు వెలుగు మెట్ల బాధితులు చేతులెత్తి ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజులుగా కాలకృత్యాలు తీర్చుకోడానికి నీళ్లు కూడా లేవని చెప్పడంతో బీఆర్ఎస్ నాయకులు ముందుకు వచ్చి ట్యాంకర్ల ద్వారా నీటిని కూడా సమకూర్చారు. ప్రభుత్వం వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు సయ్యద్ ఇస్మాయిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులుబీఆర్టియు నాయకులు ఎస్కే పాషా, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షకీనా, వద్దిరాజు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవుల సేవే,పరమాత్ముడి సేవ

## :మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం



.మధిర ఫిబ్రవరి 28, వుదయం ప్రతినిధి.మధిర పట్టణంలో 4వ వార్డ్ ఇల్లందు పాడు గ్రామం నందు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ గోపాల మిత్ర ఆధ్వర్యంలో పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినారు.ఈ సందర్భంగా స్థానిక నూతన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథంకు మండల పశుసంవర్ధక శాఖ అభినందనలు తెలియజేస్తూ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం ప్రారంభించారు. ఈ శిబిరాన్ని మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఉమా కుమారి పశువైద్య పరీక్షలు చేసినారు.ఈ శిబిరంలో ఎదకురాని,తిరిగి పోర్లే,పశువులు ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి ఎద ఇంజక్షన్ చేసినారు దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించినారు.ఈ సందర్భంగా ఈ శిబిరాన్ని ఉద్దేశించి చైర్ పర్సన్ సుజాత రామనాథం మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న పశు వైద్య శిబిరాలను పాడిపోషకులు సద్వినియోగం చేసుకోవాలని నోరులేని జీవుల పట్ల సేవాభావం పెంపొందించుకొని పశుగణాభివృద్ధికి తోడ్పడాలని ఇదే పరమాత్ముడి సేవని తెలిపారు.ఈ శిబిరంలో సూపర్వైజర్ జావీద్, మండల పశువైద్య సహాయ అధికారులు లక్ష్మణరావు,కిరణ్,కొండలరావు, గోపాల మిత్రులు సురేష్, వలరాజు,బోసు,మురళి, వెంకటకృష్ణ,సూర్యదేవర శ్రీనివాసరావు,వంకాయలపాటి బోసు,బోడేపుడి గోపి తదితర రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





మధిర ఫిబ్రవరి 28, వుదయం ప్రతినిధి. మధిర పట్టణంలో బంజారా కాలనీలో తండా పెద్దల ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు తండా పూజారి మధిర బాబ్లా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు పాల్గొన్నారు. మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, రామనాథం దంపతులను నూతన కౌన్సిలర్లు ముఖ్య అతిథులకు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు,ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు.వీటిలో ఆర్థిక సంస్కరణలు,మత మార్పిడులను అరికట్టడం,క్షేత్రధర్మాన్ని రక్షించడం వంటివి ప్రధానమైనవి.బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ,దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారు.దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారు.ఊరికి దూరంగా అడవిలో స్థిరమైన తండా వ్యవస్థను పటిష్ఠంగా నిర్మాణం చేశారు. మూఢనమ్మకాలు,హింస, మద్యపానం మొదలైన వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని ఆయన బంజారాలకు హితోపదేశం చేశారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్,కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరరావు,బెజ్జం రాజు,కృష్ణాపురం సర్పంచ్ భూక్య నాగ,మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,బాలు నాయక్ పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బాహటం వనజ,రంగస్థలం కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు పుతుంబాక కృష్ణ ప్రసాద్,పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు సామినేని రామనాథం,మోదుగు బాబు, మైలవరపు చక్రి,కర్నాటి శీను తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సైన్స్ డే వేడుకలు...





కోరుట్ల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి విచ్చేసి విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను సందర్శించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఆకాంక్షించారు అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ ఎంఏ భారీ మాట్లాడుతూ సైన్స్ అంటే క్రమబద్ధమైన అధ్యయనం అని భారతదేశ శాస్త్రవేత్తలు మన భారతదేశాన్ని సాంకేతికత లో ఎంతో ముందుకు తీసుకుపోతున్నారని కరోనా వంటి విపత్కర పరిస్థితిలో ప్రపంచం అల్లకల్లోలమైనప్పుడు మన దేశ శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ ను కనుగొని భారతదేశాన్ని ప్రపంచంలోనే శాస్త్ర రంగంలో అభివృద్ధి చెందిన దేశంగా ఉన్నత స్థానంలో నిలిపారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సెలిన్ భారీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఈ భూమిపైన ప్రతిదీ శాస్త్ర రంగంతోనే ముడిపడి ఉందని వాక్యానిస్తూ విద్యార్థిని విద్యార్థులకు గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని ఆకర్షించారు కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శనలుగా నిలిచిన ప్రాజెక్టులకు ముఖ్య అతిథి సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ ప్రిన్సిపాల్ సెల్లింగ్ భారీ చైర్మన్ ఎంఏ హాది చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ ప్రిన్సిపాల్ సెలూన్ భారీ చైర్మన్ ఎం ఏ హాది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





## స్విమ్మర్స్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

.మధిర ఫిబ్రవరి 28, వుదయం ప్రతినిధి. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. టైలర్స్ డే సందర్భంగా సీనియర్ టైలర్స్ యలమద్ది రాముని, చింతల అప్పారావుని సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో టైలర్ల సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు.కష్టపడి పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.టైలర్లకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని,వారి సమస్యల పరిష్కారానికి సంఘం ముందుండి సహకరిస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టైలర్లను ఘనంగా సత్కరించి,వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలు ఉత్సాహభరితంగా,ఐక్య భావంతో కొనసాగాయి.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,చెరుకూరి కృష్ణారావు,కటికలసీతారామిరెడ్డి,14 వార్డు కౌన్సిలర్ శ్రీపాలశెట్టి వెంకట్రావు,గండూరిరాంబాబు,బజాజ్ సాంబిరెడ్డి,(ఎన్ ఎస్ ఆర్) శీలం శ్రీనివాస్ రెడ్డి,మార్తా శ్రీనివాసరావు,వేమ గోపీనాథ్,చలువాదివరుణ్,కొత్తూరు నరసింహారావు,వట్టే సైదులు,మందపల్లి రాంబాబు,నేరెళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 3న అలంపూర్ ఆలయాలు మూసివేత

అలంపూర్ ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి):మార్చి 3న కేతు గ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని జోగులాంబ దేవి, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మూసివేస్తున్నట్లు ఆలయ అర్చకులు, ఈఓ దీప్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రహణం రోజున ఉదయం 7 గంటలకు ఆలయాల తలుపులు మూసివేసి, భక్తులకు దర్శనాలను నిలిపివేస్తారు. మార్చి 4న ఉదయం 9 గంటలకు మహా మంగళహారతితో ఆలయాలు తిరిగి తెరిచి, భక్తులకు దర్శనం కల్పిస్తామని పేర్కొన్నారు. భక్తులు ఈ విషయాన్ని గ్రహించి సహకరించాలని ఆలయ అధికారులు కోరారు.

## ఊర్కొండపేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన వేడుకలు



ఊర్కొండ ,ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి) , నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండ పేట గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం సందర్భంగా ఉపాధ్యాయులు మారిన విద్యార్థులు స్వయం స్వయం పరిపాలన వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు.ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



గద్వాల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని ధరూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయం నందు ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేజీబీవీ ఎస్ ఓ మాట్లాడుతూ సర్ సీవీ రామన్ ను ఇప్పుడున్న విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని నూతన ఆవిష్కరణలు చేపట్టాలని తెలిపారు. అవిసుజరణలు కనుగొనే విదంగా మనల్ని మనము మలచుకొని, శాస్త్ర, విజ్ఞాన సాంకేతిక విషయాలలో కొత్త, కొత్త విషయాలు తెలుసుకోవాలన్నారు. ఋఢనమ్మకాల విషయాలను పారద్రోలే మానవ సాంకేతికతను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయునిలు, విద్యార్థులుపాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రంలోనికి సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరాదు




నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లునారాయణపేట టౌన్ ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి)జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాల, శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు పోలీసులు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అనవసరంగా గుంపులుగా చేరకూడదని, పరీక్షల సమయంలో కేంద్రాల వద్దకు సంబంధం లేని వ్యక్తులు రాకూడదని హెచ్చరించారు. విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పోలీసులు ప్రతి ఒక్కరి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రం లోనికి సెల్ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్రమాలు, మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

# ప్రపంచాన్ని శాసిస్తున్నది.. నడిపిస్తున్నది.. సైన్స్



ఊర్కొండ న్యూస్ 28వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఈరోజు జాతీయ సైన్స్ డే జరుపుకున్నారుమనదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన నేషనల్ సైన్స్ డే (జాతీయ సైన్స్ దినోత్సవం) జరుపుకుంటాం. భారత శాస్త్రవేత్త, వైద్యుడు సర్ సి.వి. రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' గౌరవార్థం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశం 'జాతీయ సైన్స్ దినోత్సవం' (ౙజీబితినీనిజీశ్రీ ాఇతివనిఇవ ఆజీఎ) జరుపుకుంటుంది. సైన్స్ మన జీవితాలపై చూపిన ప్రభావాన్ని గుర్తుచేసేందుకు ఈ నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారు. 'రామన్ ఎఫెక్ట్' 1928 ఫిబ్రవరి 28వ తేదీన అమల్లోకి వచ్చింది. అందుకే ఈ చారిత్రాత్మక దినోత్సవాన్ని స్మరించుకునేందుకు ఈ రోజును పాటిస్తారు. విద్యార్థులు సైన్స్‌ను చదవడానికి, ఆ రంగం పట్ల ఆసక్తిని పెంచుకోవడానికి ఈ రోజును జరుపుకుంటారు. ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుతుంటారు. "వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత" థీమ్‌తో ఈ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారు.'రామన్ ఎఫెక్ట్' లేదా 'రామన్ స్కాటరింగ్' ప్రకారం.. ఒక కాంతి పుంజం పారదర్శక పదార్థం గుండా వెళ్ళినప్పుడు.. అది చెల్లాచెదురుగా వెళ్లి.. ఆ పదార్థం యొక్క పరమాణు నిర్మాణం గురించి సమాచారాన్ని వెల్లడిస్తుంది.

ఈ ఆవిష్కరణ సి.వి. రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని గెలుచుకోవడానికి దారితీసింది. ఈ ఆవిష్కరణ తర్వాత భారత ప్రభుత్వం సి.వి రామన్‌ను దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించింది.ప్రతి సంవత్సరం ఈ ఆవిష్కరణ వార్షికోత్సవం నాడు.. భారత ప్రభుత్వం శాస్త్ర రంగానికి గణనీయమైన కృషి చేసే శాస్త్రవేత్తలకు బహుమతులు అందజేస్తుంది. జాతీయ శాస్త్ర దినోత్సవ వేడుకలు, శాస్త్ర సాంకేతిక రంగంలో రామన్ ముఖ్యమైన ఆవిష్కరణలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

మానవ సంక్షేమం కోసం సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించే రోజుగా ఉ ఒడటమే కాకుండా, ఈ రోజు కొత్త సాంకేతిక పరిజ్ఞానాల అమలు, సైన్స్ అభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించడానికి చొరవ తీసుకుంటారు. ఈ సి.వి. రామన్ ఎవరు?సి.వి రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్ వెంకటరామన్. 1928 ఫిబ్రవరి 28వ తేదీన రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినంగా ప్రభుత్వం ప్రకటించింది.

1888 నవంబర్ 7వ తేదీన తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు జన్మించారు. విశాఖ ప్రాథమిక విద్యను పూర్తిచేసిన రామన్ చిన్ననాటి నుంచే విజ్ఞాన శాస్త్ర విషయాలపై అమితాసక్తిని ప్రదర్శించేవారు. తండ్రి కూడా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కావడంతో దానిపై మరింత కుతూహలం పెంచుకున్నారు. తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12వ ఏట మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఆ తర్వాత మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఆ సబ్జెక్టులో గోల్డ్ మెడల్ సాధించిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత ప్రముఖ శాస్త్రవేత్తగా ఎదిగారు. ప్రభుత్వం కోసం పని చేయడంతో పాటు ఆయన అనేక సైన్స్ పోటీల్లో పాల్గొని విజయం సాధించారు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల ప్రతిభను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి భారత శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఊరుకొండ పేట జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు. ఉపాధ్యాయురాలు . పాఠశాల హెచ్ఎం మండల విద్యాధికారి రహీం. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థినులకు భరోసా సెంటర్ చైతన్య కార్యక్రమం



గద్వాల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భరోసా సిబ్బంది గట్టు మండల పోలీస్ స్టేషన్ ఎస్సై శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గట్టు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మనోపాడు గురుకుల, గట్టు గురుకుల పాఠశాల, కళాశాలలో పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినుల భద్రత, మహిళా రక్షణ, డిజిటల్ చైతన్యం వంటి కీలక అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొనే శారీరక, మానసిక, ఆన్‌లైన్ ప్రమాదాలపై వివరించి, భరోసా సెంటర్ అందించే చట్టపరమైన సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం, పోలీసు రక్షణ వంటి సేవలను తెలియజేశారు. ఫోక్సో చట్టంలోని ముఖ్యాంశాలను సులభంగా వివరిస్తూ, లైంగిక దుర్వినియోగం, వేధింపులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. "గుడ్ టచ్ ? బ్యాడ్ టచ్" మధ్య తేడాలను ఉదాహరణలతో వివరించి, అనుచిత ప్రవర్తన ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్?100 పోలీస్ హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించాలని విద్యార్థులకు గుర్తు చేశారు. సైబర్ క్రైమ్‌పై ఎస్సై శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం, వ్యక్తిగత వివరాలు లేదా ఫోటోలు పంచుకోవడం, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయడం వలన సైబర్ మోసాలు, హరాస్మెంట్‌కు గురయ్యే ప్రమాదం ఉ ఒదని ఎస్సై తెలిపారు. ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, ఆన్‌లైన్‌లో మోసపోతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, సురక్షిత డిజిటల్ అలవాట్లు అలవరచు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ గౌడ్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శివాని, సపోర్ట్ పర్సన్ స్రవంతి, ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ అనూష, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ లు ఆవిష్కరించిన రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు ఏ న్నం శ్రీనివాసరెడ్డి



వెల్దండ ఫిబ్రవరి 28 (వు దయ౦ ప్రతినిధి)2026 నూతన సంవత్సర క్యాలెండర్లు శనివారం వెల్దండ మండల కేంద్రంలో రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వై బి ఆర్ యువసేన అధ్యక్షులు

ఏ న్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య రథసారధిగా పత్రిక ల పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు కార్యక్రమంలో మనోజ్ కుమార్, కిషన్ ప్రసాద్, తిరుపతి నాయక్, సంతోష్ రెడ్డి, అంజన్ రెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# దేశ అభివృద్ధికి సైన్స్ వెన్నెముక ఫిబ్రవరి



నారాయణపేట 28(వుదయం ప్రతినిధి)నేటి తరం తోపాటు దేశఅభివృద్ధికి సైన్స్ వెన్నుముక అని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ గోవిందరాజు అన్నారు. శనివారం కృష్ణ గోకులం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సైన్స్ ఫెర్ ను ఆయన సందర్శించి మాట్లాడుతు దేశంలో డాక్టర్స్ ఇంజనీర్స్ సంఖ్యపెరిగిందని కానీ సివి రామన్ లాంటి సైన్టిస్ట్ ల కొరత ఉందని విద్యార్థులు బాగ చదువుకొని పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణలతో గొప్ప శాస్త్ర వేత్తలుగా ఎదిగి పేట జిల్లాకు పేరు ప్రఖ్యతులు తేవాలని అన్నారు. అంతకు ముందు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించా రు. అనంతరం వివిధ వంటకాలతో చిన్నారులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ తిలకించి వంటకాలను రుచిచూసి చిన్నారులతోపాటు వారి తల్లి దండ్రులను ఉ పాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చేర్మెన్ సుదర్శన్ రెడ్డి, సైన్స్ అధికారి బాను ప్రకాష్, ఎయంవో రాజేంద్రకుమార్ ,సూపరింటెండెంట్ నర్సింహా రెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను, మిడ్డె మిల్స్ జిల్లా అధికారి యాదయ్య శెట్టి ,ప్రయివేట్ పాఠశాల ల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేష్ ,పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఉమాదేవి, ప్రిన్సిపాల్ సాజీవ్ ,కృష్ణ వేణి ,రిషి స్కూల్ కరస్పాన్ డెంట్ సూరజ్ విద్యార్థులతల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శనేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా తిలతైల అభిషేక పూజలు.



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి)శ్రీ విశ్వవసు సంవత్సరం ఫాల్గుణ మాసం శుక్ల పక్షం ద్వాదశి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్ఠమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయనఅన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎ ఐ యం ఎ జాతీయ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ అశ్విని నవదీప్



మహబూబ్నగర్ న్యూస్ 28వుదయం ప్రతినిధి ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఎఫ్ ఎ ఐ యం ఎ) జాతీయ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ అశ్విని నవదీప్ నియమితులయ్యారు. మహబూబ్ నగర్ లోని పాల్సబ్ గుట్ట వీధికి చెందిన డాక్టర్ అశ్విని నవదీప్ హనుమకొండ లోని యం జి యం ఆసుపత్రి లో హౌస్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

రాష్ట్ర జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధిగా , మెడిసర్కిల్ వ్యవస్థాపకుడిగా వైద్య విద్యార్థుల సమస్యల సాధనకు , జూనియర్ వైద్యుల డిమాండ్ల పరిష్కారం కోసం తన వంతుగా చురుకై న పాత్రను పోషిస్తున్న డాక్టర్ అశ్విని నవదీప్ సేవలను గుర్తించిన ఎఫ్ ఎ ఐ యం ఎ జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్రం నుంచి డాక్టర్ అశ్విని నవదీప్ కు జాతీయ కార్యవర్గంలో స్థానం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ సభ్యులుగా నియమితులైన డాక్టర్ అశ్విని నవదీప్ మాట్లాడుతూ కేఎంసీ నుంచి జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం తనకు ఎంతో గర్వంగా ఉ ఒదన్నారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా తన నియామకానికి సహకరించిన ఫైమా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనాథ్ , జాతీయ ప్రతినిధులైన మనీష్, రోహన్, సందీప్ దాగర్, సాజల్, జైదీప్ కు డాక్టర్ నవదీప్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల తరఫున సమర్థంగా ప్రాతినిధ్యం వహిస్తానన్నారు. ఇదిలా ఉండగా పాలమూరు కు చెందిన యువ వైద్యులు డాక్టర్ అశ్విని నవదీప్ ఎఫ్ ఎ ఐ యం ఎ జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియామకం కావడంపై పలువురు ప్రముఖులు , సహచర వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

# ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి



మక్తల్ ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి)మక్తల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న 150 పడకల ఆసుపత్రి ని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి,

పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శనివారం సందర్శించారు. ఆసుపత్రి పనులు తుది దశ కు చేరుకున్నాయని తెలిపారు. నిర్మాణం లో నాణ్యతను మంత్రి స్వయంగా పరిశీలించారు. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అతి త్వరలో ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు.

# 2వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశం

## వచ్చే విద్యా సంవత్సరం నుండి డిజిటల్ సదుపాయాల విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం



కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములునాగర్ కర్నూల్ ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి) జిల్లా లోని బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో 2025?26 విద్యా సంవత్సరానికి సంబంధించిన 2వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల అభివృద్ధి దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాములు తెలిపారు. ఈ సమావేశానికి పాలమూరు యూనివర్సిటీ నామినీగా భౌతిక శాస్త్ర విభాగం డీన్ ప్రొఫెసర్ ఎం. జైపాల్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా, ప్రొఫెసర్ చెన్నప్ప కామర్స్ డీన్ ఉస్మానియా యూనివర్సిటీ, ప్రొఫెసర్ గోన నాయక్ ఆర్ట్స్ డీన్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ వారు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఇతర అతిథులుగా ఎంవిఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. పద్మావతి, పెబ్బేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. వెంకట ప్రసాద్, అల్యూమినీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోహన్ బాబు, యూనివర్సిటీ అకాడమిక్ డీన్లు, సబ్జెక్టు నిపుణులు, వివిధ ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళు , అల్యూమినీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో సమావేశంలో 2025?26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ క్యాలెండర్ రూపకల్పన, సిలబస్ అభివృద్ధి, ప్రశ్నపత్రాల రూపకల్పన విధానం, పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం, మాడరేషన్, డిటెండ్ నిబంధనలు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ప్రొఫెసర్ చెన్నప్ప మరియు ప్రొఫెసర్ గోనా నాయక్ విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధనాభివృద్ధి, నూతన కోర్సుల ప్రవేశపెట్టడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై విలువైన సూచనలు చేశారు. స్వయంప్రతిపత్తి సంస్థగా కళాశాల మరింత అకాడమిక్ ప్రాముఖ్యత సాధించాలంటే నాణ్యమైన బోధన, పారదర్శక మూల్యాంకన విధానం కీలకమని వారు సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాములు మాట్లాడుతూ, రాబోయే విద్యా సంవత్సరంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు కమిషనరేట్‌కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అల్యూమినీ అసోసియేషన్ సహకారంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ సదుపాయాల విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా కళాశాల విద్యా పరిపాలనలో సమగ్ర మార్పులకు శ్రీకారం చుట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

# 10 లక్షల మహిళా సమైక్య భవన నికి భూమి పూజ చేసిన సర్పంచ్ రాజు



జోగిపేట్ వు దయం శనివారం ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని చోటాకూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ బ్యాగరి రాజు పది లక్షల రూపాయలతో మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసి ఆయన మాట్లాడుతూ గ్రామానికి కావాల్సిన నిధులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామాని తీర్చు దిద్దుతారని అన్నారు

# హర్దీప్ సింగ్ పూరి రాజీనామా చేయాలి ? మహిళా కాంగ్రెస్ డిమాండ్



జీచేవెళ్ల ఫిబ్రవరి 28 వుదయంగాంధీభవన్ లో శనివారం కేంద్ర పెట్రోలియం, గ్యాస్ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వెంటనే రాజీనామా చేయాలని రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ జ్యోతి భీమ్ భరత్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన నిర్వహించిన స్టేట్స్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ...ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ బృందం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిందని అభినందించారు. రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా పార్టీ విజయం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి వ్యవహారంపై ప్రశ్నలు లేవనెత్తుతూ, ఆయన వ్యాఖ్యలు సిగ్గుచేటని విమర్శించారు. ఇలాంటి వ్యక్తికి ప్రధాని నరేంద్ర మోడీ మద్దతు ఇవ్వడం ఖండనీయమని అన్నారు. బాలికలపై జరిగిన దుర్వినియోగ ఘటనలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేశారు.

అదేవిధంగా యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చీఫ్ బృందాన్ని అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ, వెంటనే వారిని విడుదల చేయాలని కోరారు. గాంధీభవన్‌లో హర్దీప్ సింగ్ పూరి రాజీనామా చేయాలంటూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాల వారీగా కొనసాగించాలని సూచించారు. మహిళా కాంగ్రెస్ ప్రకటించిన కార్యాచరణ ప్రణాళిక:మార్చి 1?4: జిల్లాల్లో ప్రెస్ మీట్లు, సంతకాల సేకరణ. మార్చి 5?7: బ్లాక్ డ్రెస్సులతో పాదయాత్రలు, డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు, దిష్టిబొమ్మ దహనం. మార్చి 8: బాలికలకు న్యాయం చేయాలంటూ క్యాండిల్ ర్యాలీలు. మార్చి 9?10: ఢిల్లీలో పార్లమెంట్ గెరావ్‌కు పిలుపు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి మహిళా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల ,ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి) తెలంగాణ చౌరస్తారంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో సాయి బాబా థియేటర్ వెనుక ప్రాంతంలో మరియు బీ.వి.ఆర్ గార్డెన్ వద్ద నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను శనివారం ఘనంగా ప్రారంభించారు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి అర్హుడికి స్వంత ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభ

**ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, ఎసీపీ శ్రీనివాస్ ఘనంగా ఏర్పాటు చెసిన సీఐ రవీందర్ రెడ్డి**



జిన్నారం ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి) బొల్లారం డివిజన్ ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభను శనివారం బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, ఎసీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు. పోలీస్ శాఖలో వివిధ హోదాలలో అంకిత భావంతో సేవలను అందించాలని ఎస్సై దశరథ్ గారిని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదన్నారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేని వన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో హాయిగా శేష జీవితాన్ని గడపాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దశరథ్ దంపతులను పోలీస్ అధికారులు, సిబ్బంది, రాజకీయ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం డివిజన్ పరిధిలోని అన్ని పార్టీ నాయకులు,ఆటో యూనియన్ నాయకులు, పోలీస్ సిబ్బంది,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల మహిళా సమైక్య భవన నికి భూమి పూజ చేసిన సర్పంచ్ రాజు



జోగిపేట్ ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి) ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని చౌటాకూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ బ్యాగరి రాజు పది లక్షల రూపాయలతో మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసి ఆయన మాట్లాడుతూ గ్రామానికి కావాల్సిన నిధులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామాని తీర్చు దిద్దుతారని అన్నారు

## బాల వికాస వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వినతి




కామారెడ్డి, వుదయం :కామారెడ్డి పరిధిలోని 35 వ వార్డులో ( దేవునిపల్లి)లో బాలవికాస మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతూ 35 వ వార్డు బిజెపి నాయకులు బోజన్నగారి రాజుపాటిల్ శనివారం హన్మకొండలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ప్లాంట్ ఏర్పాటుకు స్థలం, గది నిర్మాణం, బోరు తదితర మౌలిక సదుపాయాల కల్పిస్తామని సంస్థ ప్రతినిధులకు వివరించారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన తాగునీరు లభిస్తుందని, ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనారోగ్య సమస్యలు తగ్గడంతో అర్థిక పరిస్థితి మెరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మర్కంటి స్వామి, భాస్కర్ రావు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## విజయ్ అగర్వాల్ ను సన్మానించిన ఈరవత్రి రాజశేఖర్



ఆర్మూర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,(వుదయం) : ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికలలో19 వా వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి ఘన విజయం సాధించిన దియా అగర్వాల్ గెలుపు కు ఎంతో కృషి చేసిన తన సోదరుడు విజయ అగర్వాల్ ను శుక్రవారం ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ఆయనకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాబోయే రోజులలో యువత రాజకీయాలలో రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డిష్ రాంప్రసాద్, కొండి రామ్ చందర్, నూకల శేఖర్, టైలర్ వినోద్, జీవన్, నవీన్ మరియు ఆలీ టవర్స్ అలీ,నతన్, పవన్ జోషి, రాజశేఖర్, ప్రజ్వల్, తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి వరకు ఒక లెక్క.. నేటి నుంచి మరో లెక్క..!

### లిక్కర్ కేసులో న్యాయస్థానం తీర్పుతో రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం



చేవెళ్ల ఫిబ్రవరి 28 వుదయంలిక్కర్ స్కాం పేరుతో నమోదైన కేసు రాజకీయ ప్రేరేపిత కుట్ర అని న్యాయస్థానం స్పష్టం చేయడంతో రాజకీయ పరిణామాలు కొత్త మలుపు తిరిగాయి. ఈ సందర్భంగా శనివారం తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి ప్రకటన విడుదల చేశారు.గతంలో తమపై బురదజల్లేందుకు, రాజకీయంగా హేళన చేయేందుకు "లిక్కర్ కేసు"నే ప్రధాన ఆయుధంగా ఉపయోగించుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఏ అంశం వచ్చినా చివరకు ఈ ఆరోపణల దగ్గరికి తీసుకెళ్లి అపహాస్యం చేసేవారని, రాజకీయంగా దెబ్బతీయాలనే కుట్రలు పన్నారని విమర్శించారు.అయితే న్యాయస్థానం తాజా తీర్పుతో పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. లిక్కర్ కేసు అసలు కుంభకోణమే కాదని, ఇది కేవలం కక్షసాధింపు చర్యల భాగంగా పెట్టిన కేసు అని కోర్టు స్పష్టం చేయడం చారిత్రాత్మకమని అన్నారు.నిందితులపై ఉన్న ఆరోపణలకు ఆధారాలు లేవని తేల్చి, పూర్తి స్థాయి క్లీన్చిట్ ఇవ్వడం ద్వారా వారి నిజాయితీని ప్రజల ముందుంచిందని తెలిపారు.దేశంలో కుంభకోణాల కేసులు తీర్పుకు రావడానికి సంవత్సరాల సమయం పడుతుందని గుర్తుచేశారు. దాణా కుంభకోణం, ఓటుకు నోటు కేసు, సత్యం కార్పొరేట్ ఫ్రాడ్ వంటి అనేక కేసులు సంవత్సరాల తరబడి కొనసాగిన ఉదాహరణలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో లిక్కర్ కేసులో వచ్చిన స్పష్టమైన తీర్పు రాజకీయాల్లో కొత్త దశకు నాంది పలికిందన్నారు."నిన్నటి వరకు ఒక లెక్క? నేటి నుంచి మరో లెక్క" అంటూ ఇకపై నిర్ణయాత్మక పోరాటం దిశగా సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతామని కప్పాటి పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. ఈ తీర్పుతో తమపై ఉన్న నెగెటివ్ ప్రచారం ముగిసిందని, ఇప్పుడు పాజిటివ్ వాతావరణంలో ప్రజాసేవ కొనసాగిస్తామని తెలిపారు.సత్యమేవ జయతే మరోసారి నిజమైందని ఆయన వ్యాఖ్యానించారు.

## బొల్లారం ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభ



జిన్నారం ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి) బొల్లారం డివిజన్ ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ సీఐ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోలీస్ శాఖలో వివిధ హోదాలలో అంకిత భావంతో సేవలను అందించాలని ఎస్సై దశరథ్ను కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదన్నారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేని వన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో హాయిగా శేష జీవితాన్ని గడపాలని చంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దశరథ్ దంపతులను నాయకులతో కలిసి చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీననాద్, తాహిర్, మాజీ వవార్డ్ సభ్యుడు భాస్కర్, కార్మిక నాయకులు లకన్ సింగ్, నాగిరెడ్డి, సురేష్, ఆటో యూనియన్ నాయకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఎ.ఆర్ ఎస్.ఐ ని సన్మానించిన ఎస్పీ




ఆసిఫాబాద్ ఫిబ్రవరి 28 ( వుదయం ప్రతినిధి)కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ఎ.ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస్ కు శాలువా కప్పి సత్కరించారు. పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ కి సంబందించిన పొదుపు రూపాయలు 1,57,146 విలువ గల చెక్ ను అందించారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో సేవలందించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చినందుకు ఎస్పీ ఆయన సేవలను ప్రశంసించారు. విధి నిర్వహణలో, శాంతిభద్రతల పరిరక్షణలో శ్రీనివాస్ పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు.శ్రీనివాస్ 1989 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, నిరంతర కృషి, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ 2016 లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2021లో ఎ.ఆర్.ఎస్.ఐ గా పదోన్నతి పొందారు. గతం లో పోలీస్ షీ టీమ్ ఇంచార్జ్ గా , తదితర విభాగాల్లో పని చేశారు. సుమారు మూడు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో సేవలందించి, బాధ్యతాయుతమైన విధి నిర్వహణతో సహచరులకు ఆదర్శంగా నిలిచారని ఎస్పీ తెలిపారు.పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ వామన మూర్తి, ఆర్.ఐ స్పెషల్ పార్టీ శ్రీనివాస్, ఆర్.ఐ హోమ్ గార్డ్స్ విద్యాసాగర్, జిల్లా పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు స్వామి, ఎ సూపరింటెండెంట్ ఖాలీముద్దీన్, బి సూపరింటెండెంట్ రవి కుమార్, పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ ఇంచార్జ్ జాఫర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొంగ నోట్ల చెలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్



లక్షెట్టిపేట్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి): పట్టణంలో కలకలం రేపిన దొంగ నోట్ల చెలామణి దందా ముఠా వివరాలను శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ వెల్లడించారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం, మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల పెట్రోల్ బంక్ లో బుధవారం స్విఫ్ట్ కార్ లో వచ్చిన కానుగంటి క్రాంతికుమార్ అనే వ్యక్తి రూ. 1500 ల పెట్రోల్ కొట్టించుకుని వెళ్లగా, అవి దొంగ నోట్లని గుర్తించిన బంక్ సిబ్బంది పెట్రోల్ బంక్ ఓనర్ కు తెలుపగా, వారు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ దొంగ నోట్ల చెలామణిలో ఏ1గా ఉన్నటువంటి కానుగంటి క్రాంతి కుమార్,రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే ఇటిక్యాల నివాసి.ఇతను ఏ 2 గడికొప్పుల రవీందర్ ఆటో డ్రైవర్, లక్షెట్టిపేట ఏ 3 తాండ్ర ప్రకాష్, ఆర్కె 6 శ్రీరాంపూర్,ఏ 4 కొంక మధుకర్, వెంకట్రావ్ పేట్, ఏ 5 సుంకే సురేష్, గోదావరి ఖని, ఏ 6 కామిని అనిల్, సుల్తానా బాద్ ల ద్వారా ఆంధ్ర ప్రదేశ్ లోని కాకినాడ నుంచి దొంగ నోట్లు తెచ్చి చెలామణి చేస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. కాకినాడకు చెందిన రాము, రవిల నుంచి నకిలీ కరెన్సీ రూ. 5,98,500/- తెచ్చి చెలామణి చేయడానికి ప్రయత్నించే క్రమంలో స్థానిక పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు.ఏ7 రాం నాయక్, బెంగులూరు బేకరీ, లక్షెట్టిపేట,ఏ8 నాగునూరి రాము, మోదేలా, లక్షెట్టిపేట, ఏ9 దేవబోయిన సంపత్, బెజ్జంకి, సిద్దిపేట జిల్లా,ఏ10 కడమండ్ల తిరుపతి, జెండా వెంకటాపూర్, ఏ11 గోళ్ళ కుమారస్వామి, పెర్కపల్లి, పెద్దపల్లి జిల్లా,ఏ12 బండారి సత్యనారాయణ,రంగపేట, లక్షెట్టిపేటకు చెందిన వారని ఏసీపీ తెలిపారు. కాగా ఏ 13 రాము, ఏ 14 రవి లు ఇద్దరూ పరారీ లో ఉన్నారని వివరించారు. కాకినాడ నుంచి జరుగుతున్న నోట్ల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి విచారణ చేస్తున్నట్లు ఏసీపీ వెల్లడించారు. నకిలీ కరెన్సీ రూ. 5,98,500/-లతో పాటు నిందితులు వాడిన 3 కార్లు, 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు, ప్రజలు ఈ దొంగ నోట్ల చెలామణి జరుగుతున్న క్రమంలో అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ కోరారు. కేసును చాకచక్యంగా చేధించిన లక్షెట్టిపేట సీఐ రమణ మూర్తి, ఎస్సై లు గోపతి సురేష్, తాసోద్దిన్, సిబ్బందిని ఏసీపీ ప్రకాష్ అభినందించారు.

## రైతుల బోనస్ డబ్బులు వచ్చేలా చేయాలనీ మంత్రికి వినతి పత్రం



జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 28 (వుదయం జిల్లా ప్రతినిధి):రైతుల బోనస్ డబ్బులు వచ్చేలా చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు రైతులు వినతిపత్రాన్ని అందించారు శనివారం మంథనిలో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబును మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామ రైతులు మంత్రిని కలిసి గ్రామంలో దాదాపు 200 మంది రైతుల ఖాతాలోకి బోనస్ డబ్బులు జమ కాలేదని రైతుల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు సంబంధించిన బోనస్ డబ్బులను రైతుల ఖాతాలో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. దానితో సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు త్వరలోనే రైతుల ఖాతాలోకి డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు చల్ల మహేష్ రెడ్డి, ఓడేటి లక్ష్మారెడ్డి, మేకల రాజు, గోల్కొండ అంకమ్మ, తుటిచెర్ల సోనీ, రైతులు ముల్కల రమేష్ రెడ్డి లచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, లచ్చిరెడ్డి బాపురెడ్డి,శ్రీనివాస్, జనగాం చంద్రయ్య, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు




ఆర్మూర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,(వుదయం )ప్రపంచ టైలర్ డే సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని 29 వార్డు లోపల మీరు సంఘం లో టైలర్ డే వేడుకలు మున్సిపల్ వైస్ చైర్మన్ కాటుపల్లి వెంకటరెడ్డి 29 వార్డు కౌన్సిలర్ తిరుమల సుమన్ భారత్ గ్యాస్ కౌన్సిలర్ రవి గౌడ్ సంఘ అధ్యక్షులు కొత్తూరు రవినాథ్ అధ్యక్షతన కొత్తూరు వినోద్ లక్ష్మణ్ సమక్షంలో జ్యోతిభజ్జల్లా నిర్వహించి మేరు సంఘం వారు విచ్చేసిన అతిథులకు పట్టు శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించి కుల బంధువుల సమక్షంలో ఇట్టి ప్రోగ్రామ్ను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. టైలర్స్ డే సందర్భంగా సంఘం గురించి వారు పాటుపడుతున్న వృత్తి పరంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉందని వారు కొనియాడారు. ఏ పండుగ వచ్చినా దర్జీ లేనిదే కొత్త బట్టలు వేసుకోవడం జరగదు.వారు నేటి సమాజానికి ఎంతో తోడ్పాటు అందిస్తున్నారు ఈ సందర్భంగా మీరు సంఘం దర్జీ లందరికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మేరు సంఘం అధ్యక్షులు రాజుల దేవి రవినాథ్, సెక్రటరీ డి కొండ లక్ష్మణ్, కోశాధికారి సంఘవి గంగాధర్, ఉపాధ్యక్షులు రాపర్తి రమేష్, కోడి చెర్ల అరుణ్, లిల్లీపుట్ రామకృష్ణ, టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు సుప్రీం వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం.వివిధ చట్టాలపై ప్రజలకు అవగాహన.తాహసిల్దార్ నంగునూరి రమేష్.



ఖానాపురం, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి):పౌర హక్కుల దినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి కాలనీలోని ప్రజలకు వివిధ రకాల చట్టాలపై తాహసిల్దార్ నంగునూరి రమేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, చట్టాలని ఇష్టం ఉన్నట్టు వాడుకుంటే చట్టాలతో ఎదురయ్యే సమస్యలను వివరించారు. అలాగే గ్రామ ప్రజలందరు సమన్వయంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ప్రజలకు తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వై గాయత్రి రావు, కార్యదర్శి సట్ల సుప్రజ,ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుల్లపల్లి విజయ్, ఎండి అజహార్, కామిశెట్టి లక్ష్మి, కందుల రమాదేవి, ఈలపోనీగుల కొమురమ్మ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)నర్సాపూర్( జి )మండల కేంద్రంలో గల వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో కల్చరల్ కార్నివాల్ 2026 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ జి గ్రామ సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు ప్రసంగిస్తూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక విలువలు పెంపొందించుకోవాలని, క్రమశిక్షణతో కూడుకున్న జీవితాన్ని అలవర్చుకోవాలని, అంకిత భావాన్ని పెంపొందించుకోవాలని, పెద్దవారిని గౌరవిస్తూ దేశానికి ఉపయోగపడే గొప్ప వారీగా తయారవ్వాలని నేటి బాలలే రేపటి పౌరులని, దేశ అభివృద్ధికి అవసరమయ్యే సైనికులుగా శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారు తెలియజేశారు.అనంతరం విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల శ్రవణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్లు కరిపే రాజు ,గుమిడియాల రాజభూషణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని మంచిరాల సాయి మాధురి, వార్డ్ మెంబర్ మజారుద్దీన్ ,ఉపాధ్యాయులు, పోషకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో దేవాలయ సత్తమ్మ దశ వార్షికోత్సవ పంచాయితీ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి వేద ఆశీర్వచనాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ కౌన్సిలర్లు చిట్యాల లక్ష్మీనారాయణ రెంజర్ల కళ్యాణి లక్ష్మీనారాయణ శిరీష సోగ్రాబి నాయకులు పుప్పాల ప్రభాకర్ సంఘ లింగం శ్రీనివాస్ ముత్యాల గంగాధర్ ఎడ్ల రమేష్ తెడ్డు విజయ్ రంజిత్ ముత్యాల గంగాధర్ ఎలిశెట్టి భూమారెడ్డి వాసిద్ ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి కర్ణాకర్ రావు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం...

**ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ డిఫెన్సివ్ ని అలవర్చుకోవాలి...**

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**




కోరుట్ల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు ఇట్టి నేత్ర వైద్య శిబిర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలని లక్ష్యంతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అరైవ్ అలైవ్ ఏ క్యాంపింగ్ ఫర్ సేఫ్ రోడ్స్ ఇన్ తెలంగాణ అనే ప్రత్యేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మొదటి పేజ్ ని విజయవంతంగా పూర్తి చేసుకొని రెండవ పేజ్ ని ఈనెల 22 నుంచి 28 వరకు జిల్లావ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజలు అలవాటు చేయడం గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రత వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు ఇందులో భాగంగా శుక్రవారం వాహనాల డ్రైవర్ల కోసం కోరుట్ల పట్టణ వాసవి కళ్యాణ భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు రోడ్డు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నప్పటికీ చూపులోపం కూడా ఒక కారణమని ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే ట్రాఫిక్ సిగ్నల్స్ రోడ్ సైడ్ బోర్డులు ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు భారతిసి అవకాశం ఉందని ఎస్పి హెచ్చరించారు అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేయకుండా సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు ఇట్టి శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగిందని అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి చూపు సమస్యలు గుర్తించి వారికి ఉచితంగా కళాధాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు అవసరమైతే తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ పోలీస్ అధికారి రాములు కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఐఎంఏ పట్టణ అధ్యక్షులు రేగొండ రాజేష్ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సంపత్ కుమార్ సుమన్ సమీర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీవన్ రెడ్డి కార్యదర్శి పోలీస్ సిబ్బంది సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు

## వితంతు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి...

**ముఖ్యమంత్రికి లేఖ రాసిన మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ**



జగిత్యాల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క మహిళక ఈరోజు సంతోషంగా ఉన్నారు ఎందుకంటే ఉచిత బస్సు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ ప్రతి ఒక్క మహిళను లక్షాధికారిగా చేయాలని ఆలోచన ప్రతి ఒక్క మహిళ ఎంతో ఆనందంగా ఉన్నారు కానీ భర్తను కోల్పోయిన మహిళలకు ఈరోజు వితంతువుగా సమాజంలో చిన్న చూపు చూస్తున్నారు దీని వల్ల ప్రజల్లోకి వెళ్లి ఏమైనా పని కూడా చేయలేని పరిస్థితుల్లో బ్రతుకు భారమై కుటుంబ పోషణ పిల్లలను బడులకు పంపలేని పరిస్థితులలో ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసినట్లయితే కొంత ఆర్థిక భారం తగ్గుతుందని ఆశగా ఎదురు చూస్తున్న వితంతు మహిళకు పెన్షన్ మంజూరు ప్రభుత్వం కల్పించకపోవడంతో ప్రభుత్వం వైపు దీనంగా చూస్తున్న పరిస్థితి ఎందుకంటే గత ప్రభుత్వం వితంతు పెన్షన్లు మంజూరు ఇవ్వక పెండింగులో పెట్టడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఇప్పుడైనా మంజూరు అవుతాయని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క మహిళ మిమ్మల్ని ఒక అన్నగా ఒక కొడుకుగా భావిస్తున్నారు మీ ఆలోచన కూడా అందరికీ ఆదర్శంగా ఉంటుంది కావున తెలంగాణ రాష్ట్రంలో వితంతు పెన్షన్ అనేది నిర్విరామ కార్యక్రమంగా తీసుకుంటూ ప్రతి ఒక్క కుటుంబానికి పెద్ద దిక్కుగా ఆలోచించి వెను వెంటనే వితంతు పెన్షన్ మంజూరు కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదిక చర్యగా చేపట్టాలని కోరుతున్నట్లు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ తెలిపారు వితంతు పెన్షన్ వికలాంగుల పెన్షన్తో సమాన మొత్తాన్ని 4016 రూపాయల ఇచ్చినట్లయితే వారి కుటుంబానికి పిల్లలకు కొంత ఆసరాగా ఉంటుంది కావున మానవతా దృక్పథంతో ఆలోచించి వెనువెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు తేదీ 22 1 2025న కూడా ఈ పెన్షన్ల గురించి దరఖాస్తు ఇవ్వగా పూర్తి వివరాలను యుద్ధ ప్రాతిపదిక కగా పంపాలని గతంలో అధికారులను ఆదేశించిన కలెక్టర్ సమాచారాన్ని సేకరించకపోవడం శోచనీయం ఇప్పటికైనా వివరాలు సేకరించి మంజూరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ లబ్ధిదారులందరి పక్షాన ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా మనవి చేసినట్లు అనుమాండ్ల జయశ్రీ తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం...

కోరుట్ల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కోరుట్ల మున్సిపాలిటీ లో విలీన గ్రామమైన ఎఖీన్ పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుమ్మరులు సారపై మట్టి పాత్రలను తయారు చేయడాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు మట్టి పాత్రల ఆవశ్యకతను తెలుసుకున్నారు అలాగే ఇటుక బట్టీలలో మట్టితో ఇటుకల తయారీ విధానం గురించి తెలుసుకున్నారు ఈ క్షేత్ర పర్యటనలో ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్రప్రసాద్ సైన్స్ టీచర్ సంజీవ రాణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సర్ సివి రామన్ జయంతి వేడుకలు..

**సైన్స్ కు సంబంధించి వివిధ మోడల్స్ తయారు...**

**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్**

**విద్యార్థుల ప్రతిభను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ కూడెల రాజేంద్రప్రసాద్**




కోరుట్ల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) సర్ సివి రామన్ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణ రతాల పంపులో గల రైజింగ్ హైస్కూల్లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సైన్స్ కి సంబంధించిన వివిధ రకాల మోడల్స్ ని తయారు చేసి కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు తల్లిదండ్రులకు సవివరంగా వివరించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ స్థానిక కౌన్సిలర్ యాటం పద్మ 21వ వార్డు కౌన్సిలర్ పర్వీనా రిజ్వాన్ లు హాజరై విద్యార్థిని విద్యార్థులను తయారు చేసిన మోడల్స్ పై ప్రశ్నలు అడిగి జవాబులను రాబట్టారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కూడెల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రైజింగ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సర్ సివి రామన్ అంతటి గొప్ప శాస్త్రవేత్తలు కావాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూడేల లత డైరెక్టర్ షహనాజ్ బేగం చిప్ప మోహన్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సంజన సుమన్య వెన్నెల జ్యోతి కవిత రమ్య లలిత భవాని విద్యారాణి అంకిత మౌనిక మాధురి నాగరాజ్ రాజేందర్ సుమన్ కార్తీక్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## లిటిల్ జీనియస్ హైస్కూలు లో జాతీయ సైన్స్ దినోత్సవం...



కోరుట్ల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ లిటిల్ జీనియస్ హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 28 శనివారం స్కూల్ ఆవరణలో సైన్స్ ఫేర్ నిర్వహించారు విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను తమ సృజనాత్మకతతో తయారు చేసి వాటిని వివరించారు విద్యార్థులు తాము చేసిన ప్రాజెక్టులను అందరికి సవివరంగా విశ్లేషించారు కార్యక్రమానికి వచ్చిన విద్యార్థుల తలిదండ్రులు అన్ని ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ విద్యార్థులను అభినందించి ఇలాంటి ఎన్నో సృజనాత్మక శక్తిని పెంచుకోవాలని దేశంలో గుర్తింపు తెచ్చుకోవాలని అభినందించారు మంచి ప్రాజెక్టులైన యాంటీ సూసైడల్ ఫ్యాన్ ఎయిర్ ప్యూరి ఫయర్ ప్రోటోటైప్ ఆఫ్ హైవే లైట్స్ వర్కింగ్ చూపరులను ఆకట్టుకున్నాయి వాటిని రూపొందించిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి పాఠశాల డైరెక్టర్ కొత్తరాజు అడ్వైజర్ కటుకం శంకర్ ఉపాధ్యాయులు సుధాకర్ రుబీనా ఆమెరా సాహిల్ ప్రమీల మహేష్ నరేష్ జగన్ తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్నంటి శ్రీ లక్ష్మీనారాయణుల కళ్యాణ మహోత్సవం...



కోరుట్ల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయ సప్తమ దశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తేదీ 28 2 2026 ఏకాదశ శనివారం శ్రీ లక్ష్మీ నారాయణుల కళ్యాణ మహోత్సవం ప్రణయ కలహోత్సవం అత్యంత వైభవంగా యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆలయ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు రమణాచార్యులు వరుణ్ వాసుదేవాచార్యులు నచికేతనాచార్యులు రమణాచార్యులు ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపెరంబదూరి శ్రీనివాస్ ముత్యాల గంగాధర్ ఇల్లెందుల వెంకట్రాములు పడాల వెంకటేశ్వరరావు కోటగిరి మహేష్ చిలుక గంగాధర్ భూమయ్య సతీష్ రమణ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సీఎం కప్ కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులకు అభినందనలు...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

**తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ స్పోర్ట్స్ యూనివర్సిటీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది...**

**గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయి క్రీడలతో గ్రామాల్లో ఉన్న ప్రతిభా గల యువత క్రీడాకారుల గుర్తింపు...**

**నాణ్యమైన శిక్షణకు ఎంపిక చేయడమే సీఎం కప్ ముఖ్య ఉద్దేశం...**



జగిత్యాల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) సెకండ్ ఎడిషన్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ కిక్ బాక్సింగ్ పోటీలు హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరగగా ఇట్టి పోటీల్లో ఏ హర్షిత్ పాల్గొని గోల్డ్ మెడల్ పి కృష్ణ గోల్డ్ మెడల్ ఆర్ అక్షయ్ సిల్వర్ మెడల్ ఎం సాయి సృజన్ బ్రాంజ్ మెడల్ బి కనిష్క బ్రాంజ్ మెడల్ సాధించగా వీరిని జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డివైస్ ఓ రవికుమార్ సమిండ్ల శ్రీనివాస్ గన్నే రాజారెడ్డి జగిత్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మొర సుమన్ కుమార్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు కోశాధికారి సంతోష్ కోచ్ గణేష్ ఆకుల మల్లేశం సర్పంచుల పురం అధ్యక్షులు మోహన్ తిరుమలయ్య శేఖర్ మోహన్ రెడ్డి కూతురు రాజేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు

## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు...

**రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన...**



జగిత్యాల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో బస్సు లారీ ఇతర వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది చనిపోవడం జరుగుతుందని ఈ రోడ్డు ప్రమాదాలు వాటి వల్ల జరిగే ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందన్నారు జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం అతివేగం మద్యం సేవించి వాహనం నడపడం మొబైల్ ఫోన్ వినియోగం చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే ట్రాఫిక్ సిగ్నల్స్ రోడ్ సైన్ బోర్డులు ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు వివిధ హోదాల పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. అవసరమైతే తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, సీ.ఐ లు కరుణాకర్, రవీందర్,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం డాక్టర్ లు మృదుల రెడ్డి, సుదీప్ , పోలీస్ సిబ్బంది, మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో దేవాలయ సత్తమ్మ దశ వార్షికోత్సవ పంచాయితీ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి వేద ఆశీర్వచనాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ కౌన్సిలర్లు చిట్యాల లక్ష్మీనారాయణ రెంజర్ల కళ్యాణి లక్ష్మీనారాయణ శిరీష సోగ్రాబి నాయకులు పుప్పాల ప్రభాకర్ సంఘ లింగం శ్రీనివాస్ ముత్యాల గంగాధర్ ఎడ్ల రమేష్ తెడ్డు విజయ్ రంజిత్ ముత్యాల గంగాధర్ ఎలిశెట్టి భూమారెడ్డి వాసిద్ ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి కర్ణాకర్ రావు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## శాంతినికేతన్ ఎస్ఎన్ హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ వేడుకలు...



జగిత్యాల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ కృష్ణనగర్లోని శాంతినికేతన్ ఎస్ఎన్ హై స్కూల్లో శనివారం నిర్వహించిన జాతీయ సైన్స్ ఫెయిర్ వేడుకలు అటానంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టు వర్క్ను సొంతంగా తయారు చేసి ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులకు తల్లిదండ్రులకు అధ్యాపకులకు వివరించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంధ్యారాణి ప్రిన్సిపాల్ గొల్లపెల్లి రాజులు మాట్లాడుతూ పిల్లల మనోవికాసానికి సైన్స్ ఫెయిర్ లు ఎంతగానో దోహదం చేస్తాయని సరిగ్గా ఇదే రోజున ఫిబ్రవరి 28 1928న ప్రఖ్యాత భారత భౌతిక శాస్త్ర నిపుణులు సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా భారత ప్రభుత్వం ప్రతియటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే గా జరుపుకుంటారని తెలిపారు విద్యార్థులందరూ సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని నూతన సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని సృష్టించారు భాగంగా విద్యార్థులు ప్రాజెక్ట్ వర్క్ చేసి వాటి పనితీరును వివరిస్తూ అందరి చేత ప్రశంసలు పొందారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు స్వీయ నైపుణ్యాలపై దృష్టి సారించాలి – డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు

**వరంగల్, వుదయం:**




జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసార ప్రకారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్( బాలికల) నర్సంపేటలో నేడు స్ఫూర్తి కార్యక్రమం సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించి ఈ విధముగా మాట్లాడినారు. ముందుగా డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి భారత పౌరులు, వారు తెలువవలసిన కొన్ని మెళుకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపినారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపినారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని తెలిపినారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గౌరవంగా జరుపుకుంటున్నా అందరికీ అభినందనలు తెలిపినారు శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధిని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వివరించినారు. డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ వయసులో లక్ష్యాలను నిర్దేశించుకుని వారి కుటుంబ, దేశ బాధ్యతలలో పాల్పంచుకోవాలని కోరినారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలి కానీ,మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తెలుసుకోవాలని కోరినారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించినారు. సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకోవాలి.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపాల, ఉపాధ్యాయులు, సిసి నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ ప్రైస్ అండ్ గ్లోరీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**ధర్మసాగర్, వుదయం**

ఈరోజు ప్రైస్ అండ్ గ్లోరీ కరస్పాండెంట్ బాల ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవమును నిర్వహించినారు.పాఠశాల విద్యార్థులతో కరస్పాండెంట్ బాల ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, నేడు జాతీయ సైన్స్ దినోత్సవం ప్రతి పసంవత్సరం మనం ఫిబ్రవరి 28వ తారీఖున అంగరంగ వైభవంగా జరుపుకుంటాం. ఈ సైన్సు దినోత్సవ జరుపుకోవడానికి ముఖ్యమైన కర్త భారతదేశ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ 1928లో రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు గుర్తుగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. సి.వి.రామన్ తన ఆవిష్కరణకు 1930 లో భౌతిక శాస్త్రంలో నవల బహుమతిని అందుకున్నారు. విద్యార్థులైన మీరు ఈ పాఠశాలలో అధ్యాపకులు చెప్పే అంశములను గ్రహించి మీ సృజనాత్మకతతో చదువులో రాణించాలని, మీరందరూ నేటి బాలలే రేపటి పౌరులు, బావి భారత నిర్మాతలు ,నిర్నేతలు, చదువుకు ప్రాధాన్యత ఇచ్చి రాబోవు కాలంలో మీరందరూ ఎవరెస్టు శిఖరం అంత ఎత్తుకు ఎదగాలని, మీలో దాగి ఉన్న సృజనాత్మకత ద్వారా ఈ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిట్స్ మీరు సొంతంగా మీ చేతుల మీదుగా చేయడం ఎంతో సంతోషదాయకం. రాబోయే రోజులు లో మరింత సైన్స్ ప్రయోగాల ద్వారా రావాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ఎగ్జిబిట్కు సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంక్ లో క్లర్క్ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం..గ్రామ సర్పంచ్, మాజీ ఎంపీపీ

**ఖానాపురం, వుదయం:**



మండల కేంద్రానికి చెందిన మేడిద వీరయ్య రమణమ్మ దంపతుల కుమారుడు మేడిద వినయ్ ఎస్బిఐ బ్యాంక్ లో క్లర్క్ ఉద్యోగం సాధించిన యువకుడ్ని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావులు శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు వల్లెపు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బోడా పూలునాయక్, మాజీ సర్పంచ్ తక్కళ్ల పల్లి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, మాజీ సర్పంచ్ తక్కలపల్లి రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, ఎండి అజహర్, నాయకులు మర్రి రామస్వామి, డెంకల వెంకటేశ్వర్లు, మొహీనుద్దీన్, గంగాపురం రాజు, జాకీర్ హుస్సేన్, యడ్ల కాంతిరెడ్డి, పాటి యాదగిరి, కోయగూరి కుమారస్వామి, రాజబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలి మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్

**పెద్దవంగర, వుదయం:**




నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొంచుకుని ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ అన్నారు. పెద్ద వంగర జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతుందని, విద్యార్థులు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. పది పరీక్షల్లో మండలాన్ని జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. కాగా స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా డీఈవో గా నందకిషోర్, ఎంఈవో గా సాయి కుమార్, ప్రధానోపాధ్యాయులు గా రాఘవి తో పాటుగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు చక్కగా బోధించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదయ్య, తఖీ పాషా, ముఖేష్, శ్రీధర్, గౌరీ శంకర్, రమేష్, కరుణాకర్, సత్యం, సారయ్య, కరుణ, హైమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశా లలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాల సంబరాలు



**భూపాలపల్లి, వుదయం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ ను పురస్కరించుకుని ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా పాఠశాలలో జరుపుకున్నారు సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేశారు తర్వాత ప్రిన్సిపాల్ మేకల రమేష్ మాట్లాడుతూ విజ్ఞానానికి సంబంధించిన శాస్త్రమని దాని వలన ఆశ్చర్యకరమైనటువంటి విషయాలు మనకు తెలియపరుస్తారని తెలిపారు మీరు కూడా భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా గొప్పగా ఎదగాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని కోరుకుంటూ మరొకసారి విద్యార్థిని విద్యార్థులు అందరికీ జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



మహాదేవపూర్ మండలంలో మొదటి విడత నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహిస్తున్న శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతితులు గా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటరాజ బాపు, మహదేవ పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హసీనాభాను అక్బర్ ఖాన్ పాల్గొని,ముగింపు శిక్షణ కార్యక్రమం హాజరైన వార్డు సభ్యులకు శాలువాతో సన్మానించారు. అదే క్రమంలో శిక్షణ అందించిన టిఓటిలకు కూడా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగరాజుపల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**నల్లబెల్లి, వుదయం:**



మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న దళితవాడ రహదారి సమస్యకు మోక్షం లభించింది. నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి మంజూరైన సి.సి. రోడ్డు నిర్మాణ పనులను శనివారం స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత రఘు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని దళితవాడలో రహదారి సరిగా లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి గ్రామస్తుల తరఫున ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నాణ్యతతో పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విష్ణు, వార్డు సభ్యులు పబ్బు రాజేష్, ఉట్కూరు కృష్ణ, ఏడాకుల సంపత్ రెడ్డి, చిట్యాల ఉపేందర్ రెడ్డి, బైరి వెంకటేశ్వర్లు, వల్లేపైడి, ఆకుల సతీష్, ముస్కు రఘుపతి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కాజీపేట, వుదయం:**




పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల అటానమ నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . కళాశాలలోని అన్ని సైన్స్ విభాగాలకు సంబంధించి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సైన్స్ విభాగాలకి చెందినటువంటి విద్యార్థినిలు వారి ప్రయోగాలను పోస్టర్ ప్రజెంటేషన్ చేయడం జరిగింది. విద్యార్థినులకు వివిధ అంశాలకు సంబంధించి క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మరియు విద్యార్థినిలు తాము తయారు చేసినటువంటి వివిధ లైవ్ మోడల్స్ ని ప్రదర్శించారు. ఈ సందర్భంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ కోలా, ఎన్ఐటి వరంగల్, ప్రొఫెసర్ ఇన్ కెమికల్ టెక్నాలజీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతదేశం వేద కాలం నుండి కూడా సైన్స్ అండ్ టెక్నాలజీ లో ముందంజలోనే ఉంది అని అన్నారు అదే విధంగా సైన్స్ – టెక్నాలజీకి సంబంధించిన రంగంలో మన భారతీయులు అత్యంత ప్రతిభను కనబరుస్తూ ఉన్నారని. దీనిని ఇప్పటి తరం ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అందరికీ జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, విద్యార్థినులు పరిశోధనలను లక్ష్యంగా చేసుకొని ముందుకు అడుగు వేయాలని, దానివల్ల అది వారి జీవితాన్నే కాకుండా, దేశ ప్రగతిని కూడా ముందుకు తీసుకెళుతుందని అన్నారు. పింగిళి కళాశాల విద్యార్థుల పరిశోధన ఆసక్తిని పెంపొందించే విధంగానే కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల రీసెర్చ్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. ప్రశాంతి మాట్లాడుతూ కళాశాలలో పరిశోధనా రంగంలో జరిగినటువంటి మైలురాళ్లను వివరించారు. పింగిలి కళాశాల రాష్ట్రంలోనే పరిశోధన విషయంలో రెండవ స్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని సైన్స్ విభాగాధిపతులు మరియు సైన్స్ అధ్యాపక బృందము, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వుదయం క్యాలెండర్ ఆవిష్కరించిన డి.ఎస్.పి పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్

**భూపాలపల్లి, వుదయం**



భూపాలపల్లి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కార్యాలయంలో వుదయం క్యాలెండర్ ని ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మీడియా అనేది ప్రజలకు మరియు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తుందని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతాయుతమైన వేదికగా మీడియా సమాజంలో పూర్తి స్టేట్ గా కీలకపాత్ర పోషిస్తుందని నిజాయితీగా నిబద్ధతో పనిచేస్తుందని వుదయం పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ప్రజలు పెద్ద ఎత్తున ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్,టౌన్ నాయకులు బందారి దశరథం,మోకిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కలిగించొద్దు..తహసిల్దార్ మల్కనూరి శ్రీనివాస్..

**రాయపర్తి, వుదయం:**




రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు, వివక్ష వ్యతిరేక చట్టాలపై ప్రజలకు చైతన్యం కల్పించేందుకు పౌర హక్కుల దినోత్సవాలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే మహబూబ్ నగర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ పెల్లి మహేందర్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ స్తుల ంద రూకుల మ తాల క తీతంగా కలిసిమెలిసి ఉంటేనే పౌరహక్కులను సమానంగా అందరూ అనుభవిస్తారని,పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగిఉండాలని,దళితులు రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు తోటి వారు సహకరించాలని,సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని, బాల్య వివాహాల నిర్మూలనకు గ్రాస్తులందరూ సహకరించాలని,18సంవత్సరాలు నిండిన యువతులకు వివాహాలు చేయాలని,వివాహాల నిరోధక చట్టం వంటి వాటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కలిగించొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొయ్యడ చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శి పవన్ సాగర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు సన్మానం

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వినాయక కాలనీ వాసులు తమ ఐక్యతను మరోసారి చాటుకున్నారు. దానిలో భాగంగా కాలనీ అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కాలనీ అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ మరియు 9వ వార్డు కౌన్సిలర్ అప్పం కిషన్ లను కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే చైర్మన్, వైస్ చైర్మన్ సమన్వయంతో పని చేయాలని కోరారు.ప్రతి కాలనీకి సమాన ప్రాధాన్యం ఇచ్చి డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పాలన సాగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సామల లక్ష్మారెడ్డి, సాదు సదానంద, కసిగంటి భద్రయ్య, రత్నం రోషిరెడ్డి, గార్లపాటి రామ్ రెడ్డి, వావిలాల హరీష్, పసునూటి సుమన్, గోపతి రాజు తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు సహకారం తో గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ అన్నారు శనివారం మహాదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 7వార్డు సందర్శించి ప్రజలను సమస్యలు తెలుసుకుని పరిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతు వాడ వాడ తిర్గి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం నా మొదటి లక్ష్యం అన్నారు నీటి సమస్య ఉన్నవార్డులలో బోర్ మంజూరు చేసి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని వారికి రాష్ట్ర మంత్రి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు అదే క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ను సందర్శించారు రహదారి సౌకర్యాలు లేని చోట సిసి రోడ్ మంజూరు చేయడం 15 రోజులుగా గ్రామంలో మోరీల నుండి చెత్తను తొలగించి పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్ వార్డు సభ్యులు గడ్డం స్వామి, చీర్లవంచ చంద్రశేఖర్, అన్సార్ ఖురేషి ,మొహమ్మద్ బిన్ అలీ,నయీం ఉద్దీన్, నల్ల బుగ్గ సమ్మయ్య, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ డే వేడుకలు స్ఫూర్తినిచ్చిన చిన్నారుల ప్రదర్శనలు

**పరకాల, వుదయం:**

ముస్త్యాలపల్లి గ్రామంలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఒకటవ తరగతి చిన్నారులతో రూపొందించిన ఎగ్జిబిట్స్ ను విద్యార్థులే ధైర్యంగా వివరిస్తుండటం అతిథులను ఆశ్చర్యపరిచింది."నో ప్లాస్టిక్" ఎగ్జిబిట్ ద్వారా గ్రామాన్ని ప్లాస్టిక్ కవర్లు వాడని గ్రామంగా మార్చాలని ఇచ్చిన పిలుపు అందరినీ ఆలోచింపజేసింది. అలాగే "పర్యావరణాన్ని నాశనం చేసే జీవిని చూడాలనుకుంటున్నారా?" అనే సందేశంతో ఏర్పాటు చేసిన మిర్రర్ ఎగ్జిబిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన అవగాహన కల్పించింది. గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యువత, తల్లిదండ్రులు కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహణలో ఉపాధ్యాయులు పావని గారు, సత్యపాల్ గారు విశేషంగా కృషి చేయగా, శ్రీ కందుకూరి శ్రీనివాస్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ బాధ్యత, సామాజిక చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతో ఇచ్చిన సందేశం అందరికీ స్ఫూర్తినిచ్చింది.

## ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు...

**రాయపర్తి వుదయం:**

### ఆకట్టుకున్న విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు...

### వ్యాసరచన, వకృత్వపోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం...



జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల, ప్రభుత్వ పాఠశాలలు, శ్రీమహాత్మా హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ ఉత్సవలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వాటితో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత, మండల కోఆర్డినేటర్ రావుల భాస్కరరావు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సైన్స్ అనేది నిత్యజీవితంలో చాలా అవసరం అని విద్యార్థులలో సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని తెలిపారు.విద్యార్థులు కొత్త ఆలోచనలను, ప్రయోగాత్మకంగా రూపకల్పన చేస్తూ నూతన ఆవిష్కరణలకు బాటలు వేసేలా ప్రయత్నాలు కొనసాగాలని సూచించారు. గొప్ప శాస్త్రవేత్తల జీవిత చరిత్రల పుస్తకాలను చదవాలని, వారి ఆలోచనలతో ముందుకుసాగాల న్నారు. ఉ పాధ్యాయులు విద్యార్థులలో కొత్త ఆవిష్కరణను శ్రీకారం చుట్టేలా బోధన అభ్యాసన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు.మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు సరికొత్త ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది. అందులో ముఖ్యంగా డ్రోన్,సోలార్ పవర్ స్ట్రీట్ లైట్, జ్ఞానేంద్రియాల నమూనా మరియు సోలార్ సిస్టం, నమూనా డిఎన్ఏ, టెలిస్కోప్ ప్రదర్శన, సైన్స్ మ్యాగజైన్స్,వివిధ శాస్త్రవేత్తల జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శించడం జరిగింది. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధిగ్రస్తులకి ఫాలో అప్ సేవలు అందించాలి – డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

**హనుమకొండ, వుదయం జిల్లా:**




మార్చి రెండు నుండి ప్రారంభించబోయే 100 రోజుల హెల్త్ మిషన్ లో ఎన్ సి డి కి సంబంధించి న అంశములకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య పేర్కొన్నారు. ఈరోజు వరంగల్ డిఎంహెచ్ఓ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎన్సీడి కార్యక్రమానికి సంబంధించి స్క్రీనింగ్ తక్కువగా నమోదైన ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు మరియు స్టాఫ్ నర్స్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరంలు పైబడినవవారందరినీ త్వరగా స్క్రీనింగ్ పూర్తి చేయడంతో పాటు గుర్తించిన బీపీ షుగర్ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకి తగిన ఫాలో అప్ సేవలు అందించాలని, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను ఎంజీఎం క్యాన్సర్ డే కేర్ సెంటర్ లో పరీక్షలకు తీసుకువెళ్లాలని సూచించారు. తమ యొక్క పరిధిలోని వృద్ధాశ్రమాలను తరచుగా సందర్శించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎన్సీడి చికిత్స యొక్క న్యూ ప్రోటోకాల్స్ గురించి డాక్టర్ నాగరాజు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నాగరాజు, హెల్త్ సూపర్వైజర్ల శ్రీనివాసరెడ్డి, డీడియం ప్రవీణ్ సోషల్ వర్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహణ



**జయ శంకర్ భూపాలపల్లి, వుదయం**

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెయిర్ ను శనివారం ఘనంగా నిర్వహించారు పాఠశాల విద్యార్థులు వారి సృజనాత్మకతను చాటి చెప్పేలా దాదాపు 110 ప్రాజెక్టులను ఏర్పాటు చేసి ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే ను నిర్వహించడానికి కారణం భారత ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ ఆవిష్కరణ రామన్ ఎఫెక్ట్ ను స్మరించుకోవడం అని అన్నారు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి సృజనాత్మకతను ప్రోత్సహించడం విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని తెలిపారు అనంతరం విద్యార్థుల ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శనలకు పాఠశాల యజమాన్యం బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జే రవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలి..

**పరకాల, వుదయం:**



హనుమకొండ జిల్లా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు డిప్యూటీ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రకటించిన రైతు భరోసా పథకం నిధులు ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట కాలం ప్రారంభమై ఇప్పటికే గణనీయమైన సమయం గడిచినా పెట్టుబడి సాయం అందక రైతులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఎరువులు విత్తనాలు పురుగుమందులు కొనుగోలు చేయడానికి రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అవసరమని, ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు కోదాటి మాధవరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# చిన్న తప్పుకు పెద్ద శిక్ష..
## పూర్తి విచారణ జరిపించండి సిఐ గారు
## మాజీ సర్పంచి పై రౌడీ షీట్ ఏంటి?

హనుమకొండ జిల్లా పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఆముదాల పెల్లి మల్లేష్ గౌడ్ సంబంధించి చిన్న భూతగాదాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి జరిగిన గొడవలో ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా సదరు రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తి దుర్భాషలాడుతూ రెచ్చగొట్టడంతో క్షణికావేశంలో మల్లేష్ గౌడ్ అతనిని కొట్టాడనే నెపంతో కేసులు పెట్టడం జరిగింది. ఈ తప్పిదాన్ని దృష్టిలో పెట్టుకొని పరకాల పోలీస్ శాఖ వారు మల్లేష్ గౌడ్ పై రౌడీ షీట్ ఓపెన్ చేయడం ఎంతవరకు సమంజసం అంటూ గ్రామ ప్రజలు సుమారు 60 మంది వరకు పరకాల పోలీస్ స్టేషన్ ఆవరణకి విచ్చేసి సిఐ గారిని గ్రామంలో జరిగిన విషయంపై పూర్తి విచారణ జరిపించి మాజీ సర్పంచ్ గారైన మల్లేష్ పై అక్రమ కేసులు పెట్టకుండా చూడాలని తమ గ్రామానికి ఎన్నో సేవలు అందించిన మల్లేష్ వ్యక్తిగతంగా చాలా మంచివాడని రాజకీయంగా తనని అణగదొక్కాలని రాజకీయ భవిష్యత్తు లేకుండా చూడాలని దురుద్దేశంతో రెడ్డి సామాజిక వర్గం వారు ఏకమై చేసిన చిన్న తప్పుకు రౌడీషీట్ అయ్యే విధంగా పైరవీలు చేస్తూ నిర్దోషిని దోషిగా అభివర్ణిస్తూ రాజకీయ కుట్ర చేస్తున్నారని ప్రజలు వాపోయారు. పరకాల పోలీస్ శాఖ వారు తగు విషయం గురించి విచారణ జరిపి మల్లేష్ గౌడ్ కి న్యాయం చేయాలని సిఐ గారిని కోరారు.

# 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు
## ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెంట్ పంపిణీ

**గద్వాల, వుదయం**



తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్–అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం రెండవ దశలో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లాలో అలంపూర్ సర్కిల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నేషనల్ హైవే అంటారిటీ ఆఫ్ ఇండియా వారి కో ఆర్డినేషన్ తో శనివారం సాయంత్రం ఎన్ హెచ్ 44 పై పుల్లూరు టోల్ ప్లాజా వద్ద ఆటో, లారీ, టాక్సీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మంది డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. డ్రైవర్ దృష్టి సామర్థ్యం రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని, స్వల్ప నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశముందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ తన ఆరోగ్యం, ముఖ్యంగా కంటి చూపు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనం ఫిట్‌నెస్ ఎంత ముఖ్యమో, డ్రైవర్ ఫిట్‌నెస్ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అవసరమైతే తగిన చికిత్స తీసుకుని కళ్లద్దాలు ఉపయోగించాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ సిస్టమ్ ను అలవర్చుకోవాలి అని తెలిపారు. అరైవ్–అలైవ్' కార్యక్రమం ప్రధాన లక్ష్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని తెలిపారు. ఒక నిమిషం మీరు చేసే నిర్లక్ష్యం మీ కుటుంబాన్ని రోడ్డున పాడేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు, ప్రయాణికులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, పరిమిత వేగంతో ప్రయాణించాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని స్పష్టం చేశారు. అనంతరం ఎన్ హెచ్ 44 పై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్లను స్వయంగా ధరింపజేయడం జరిగింది.

# ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలంటు కమిషనర్ కి వినతిపత్రం..
## డివిజన్ స్వచ్ఛంద సేవ సంస్థలు

**నర్సంపేట, వుదయం**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించిన కారణంగా నర్సంపేట పట్టణంలో ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్లను నియంత్రించి, ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ కు డివిజన్ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు వినతి పత్రమును అందజేశారు. నర్సంపేట పట్టణ ఫంక్షన్ హాల్స్, హోటల్స్ , టిఫిన్ సెంటర్స్, టి సెంటర్స్ లలో ప్రజలుఎక్కువగా అతి పలుచటి ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్స్ లను వాడుతూ, అనారోగ్య బారిన( క్యాన్సర్) పడుతున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఫంక్షన్ హాల్స్, టెంట్ హౌస్, హోటల్స్, టి సెంటర్స్ యజమానులని పిలిపించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా వారికి అవగాహన కల్పించి, ప్రజా ఆరోగ్యాన్ని రక్షించే చర్యలు తీసుకోవాలని డివిజన్ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు కమిషనర్ను కోరడం జరిగింది. దీనికి కమిషనర్ స్పందించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కొరకు తగిన కార్యాచరణ రూపొందించి, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుటకు అన్ని వర్గాల ప్రజల సహకారంతో నియంత్రించుకుంటూ ప్రజా ఆరోగ్యాన్ని రక్షిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమం లోఏ.ఎస్.అర్ సేవా స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గిరిగాని సుదర్శన్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, సంస్థల సభ్యులు వెంకటస్వామి, తంగెళ్ల రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఒలిగె నర్సింగారావు

**వరంగల్, వుదయం**



ఆరె కులస్తుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన ఒలిగే నర్సింగా రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం దుగ్గొండి మండలంలోని గిర్నిబావి లో గల వందన గార్డెన్లో ఆరె కులస్తుల వరంగల్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగ్లీ శివాజీ అధ్యక్షతన నూతన జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ హాజరై నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని ప్రకటించారు. ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఒలిగే నర్సింగారావు, గౌరవ అధ్యక్షుడు గుండెకారి రవీందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు ఒలిగే నర్సింగారావు మాట్లాడుతూ ఆరె కులస్తుల ఐక్యత, అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. రాజకీయాల కతీతంగా ఆరె కుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ జిల్లా పరిధిలోని అన్ని మండలాలలోని ఆరె కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. తన ఎన్నికకు కృషిచేసిన రాష్ట్ర అధిష్టానానికి, సహకరించిన వివిధ మండలాల కుల పెద్దలకు నర్సింగారావు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జండా రాజేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోర్తాల చందర్ రావు, ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్ రావు, కౌడగాని నరసింహరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెకారి రంగారావు, హింగే భుజంగర్ రావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్ రావు, మండల అధ్యక్షుడు లాండే రమేష్, కుసుంబా బాబురావు, ధూమాల సుధాకర్ రావు, డోలే చిన్ని,పకిడే బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి సమగ్ర చర్యలు తీసుకోవాలి
## పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి సమగ్ర చర్యలు తీసుకోవాలి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ అన్నారు భూపాలపల్లి పట్టణ అభివృద్ధిపై నూతన పాలక వర్గం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశలో తీసుకువెళ్లాలనే అభిప్రాయంతో శనివారం జిల్లా పద్మశాలి సంఘం నాయకులు నూతన మున్సిపల్ పాలకవర్గాన్ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి భీమనాదుని సత్యనారాయణ ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్‌పర్సన్ అంబాల శ్రీను ను వారి కార్యాలయంలో కలిసి, ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవతో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి మరిన్ని నిధులు సమకూర్చేలా కృషి చేయాలని కోరారు. పట్టణాన్ని అభివృద్ధి పరంగా రాష్ట్రంలో ప్రత్యేక స్థానంలో నిలిపేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, భూపాలపల్లిలో ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద, వీధి కుక్కల సమస్య, డ్రైనేజీ లోపాలు, రోడ్ల దుస్థితి వంటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే పాలకవర్గానికి నిజమైన పరీక్ష అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోనె భాస్కర్, భాగవతం బిక్షపతి, షేర్ కుమార్, పాసిగంటి శ్రీనివాస్, కుసుమ రాజయ్య, పినుమళ్ళ రమేష్, మామిడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశిరెడ్డి పల్లెలో జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి
## బ్రహ్మోత్సవాలకు వేలాదిగా తరలిరండి..

**భూపాలపల్లి, వుదయం**






జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో గల ఆసిరెడ్డి పల్లె గ్రామంలో జరిగే బ్రహ్మోత్సవాలకు వివిధ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేలాదిగా తరలి రావాలని గ్రామ సర్పంచ్ జక్కుల కుమారస్వామి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అసిరెడ్డి పల్లెలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని మరియు ప్రతిరోజు అన్నదానం కూడా ఉంటుందని తెలియజేశారు కార్యక్రమంలో ఈ కింది విధంగా ఉంటాయని తెలియజేశారు. మొదటిరోజు కార్యక్రమాలు. స్వామివారి బ్రహ్మోత్సవ ఆరంభము పంచామృత స్థాపన తీర్థ గోష్టి సాయంత్రం 6 గంటలకు శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం విశ్వక్సేన ఆరాధన పుణ్యవచనం ,రక్షా బంధనం అంకురార్పణ గరుడ పటము ప్రతిష్ట ధ్వజారోహణం రెండవ రోజు కార్యక్రమందివి 01_03_2026 ఆదివారం రోజు ఉదయం సుప్రభాత సేవ అగ్ని ప్రతిష్ట కలశస్థాపన మూలమంత్ర హవనం ధ్వజారోహణం సుదర్శన హవనం తీర్థ గోష్టి సాయంత్రం 6 గంటలకు నిత్య హవనం దేవత ఆహ్వానం 7:30 గంటలకి శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము జరుగునుమూడవరోజు కార్యక్రమం. 02_03_2026 సోమవారం రోజున ఉదయం సుప్రభాత సేవ మూల మంత్ర హవనం పూర్ణాహుతి తీర్థ ప్రసాద వితరణకలశ ఉద్వాసన చక్రస్నానం రంగోలి కార్యక్రమం జరుగునుసాయంత్రం 6 గంటలకి విష్ణు సహస్ర నామస్తోత్ర పారాయణము మరియు భజన కార్యక్రమం 7 గంటల కి ధ్వజ అవరోహణ శ్రీ పుష్పయాగ ఉత్సవం సప్తవరణాలు ఏకాంత సేవ ఆచార్య సంభావన కార్యక్రమము జరుగును. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు వివిధ ప్రాంతాల భక్త పరివారం సకాలంలో హాజరై ఆ యొక్క దేవదేవుని కార్యక్రమంలో పాల్గొని కనులారా వీక్షించి ఆస్వాదించి శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుతూ ప్రార్థిస్తున్నాం.

# దేశాభివృద్ధికి రాహుల్ గాంధీ నాయకత్వం ఎందుకు అవసరం?

**సంగారెడ్డి వుదయం**

దేశ రాజకీయాల్లో నాయకత్వం అంటే కేవలం అధికారాన్ని చేపట్టడం కాదు ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని, సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు అందేలా పాలన సాగించడమే నిజమైన నాయకత్వం. అలాంటి నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను పరిశీలిస్తే, దేశ నిర్మాణంలో ఆ పార్టీ పోషించిన పాత్ర అపూర్వమైనది. సోనియా గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ నాయకత్వంలో పదేళ్ల పాటు కొనసాగిన యుపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా నిలబెట్టిన ఘనతను సొంతం చేసుకుంది. ఇది ప్రజా సంక్షేమ పాలనకు ఉత్తమ ఉదాహరణ.అలాగే దేశ ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థలను జవాబుదారీగా మార్చిన సమాచార హక్కు చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణ. ఈ చట్టం ద్వారా ప్రజలకు సమాచారం పొందే హక్కు లభించి, ప్రజాస్వామ్యం మరింత బలోపేతమైంది.రాజకీయంగా నష్టపోతామని తెలిసినా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టం. ఈచారిత్రక నిర్ణయానికి నాయకత్వం వహించిన వారు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ. ఇది అధికారానికి మించిన ప్రజల భావనలకు ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనం.తెలంగాణ అభివృద్ధిని పరిశీలిస్తే నాగార్జునసాగర్ డ్యాం, ఇక్రిశాట్, బీహెచ్ఈఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (ఎద్దుమైలారం), పఠాన్ చేరు బిడిఎల్, ఐడిపిఎల్ వంటి అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఈ ప్రాంతంలో ఏర్పాటు కావడం వెనుక కాంగ్రెస్ పార్టీ దూరదృష్టి ఉంది. దీనికి పునాది వేసిన వారు రాహుల్ గాంధీ ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరా గాంధీ.దేశ యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి వారి రాజకీయ, సామాజిక ఎదుగుదలకు మార్గం సుగమం చేసిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుంది. అంతేకాదు, ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టి యువతకు ఉద్యోగావకాశాలు పెంచడమే కాకుండా, ఈరోజు మనం ఉపయోగిస్తున్న టెలికాం, సెల్‌ఫోన్ విప్లవానికి కూడా ఆయనే బీజం వేశారు.ఈరోజు యువత అనుభవిస్తున్న అభివృద్ధి ఫలాలు యాదృచ్ఛికంగా వచ్చినవి కావు—అవి కాంగ్రెస్ పార్టీ పాలనలో తీసుకున్న విధాన నిర్ణయాల ఫలితం. ఈ సత్యాన్ని దేశ యువతి యువకులు గుర్తించాల్సిన అవసరం ఉంది.అందుకే దేశం ఉద్యోగ, వ్యవసాయ, ఆర్థిక రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే, దూరదృష్టి గల నాయకత్వం అవసరం. ఆ నాయకత్వానికి సరైన వ్యక్తి రాహుల్ గాంధీ. ప్రజల పక్షాన నిలిచే, ప్రజలతో కలిసి నడిచే నాయకుడిగా ఆయన ఈ దేశానికి ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నంది వడ్డేమాన్ పాఠశాలల్లో సైన్స్ పరికరాల ప్రదర్శన...

**నాగర్ కర్నూల్, వుదయం**

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా బిజినపల్లి మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా వివిధ రకాల సైన్స్ పరికరాలనుప్రదర్శించరని పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి.మురళీమోనాచార్యులు తెలిపారు. ముందుగా సివి రామన్ చిత్రపటానికిపూలమాలనుసమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. విజ్ఞానంకు సంబంధించిన వివిధ రకాల పరికరాలను ప్రదర్శన చేశారు. వాటిని ఉనికిని విద్యార్థుల చేత వివరించారు. విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భం గా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి,సతీష్ రెడ్డి,నూరుద్దీన్, రాజేశ్వర్ రెడ్డి సైన్స్ యొక్క ప్రాధాన్యా న్ని సమాజంలో నెలకొని ఉన్న మూఢనమ్మకాలను తొలగించుటకు సైన్స్ యొక్క పాత్రను విద్యార్థులకు వివరించారు.

# విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

బోనగిరి రాజేష్ పటేల్

**భూపాలపల్లి, వుదయం**



తెలంగాణలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాక 22 లక్షల మంది పేద విద్యార్థులు ఇబ్బందుల్లో ఉన్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ పటేల్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడందురదృష్టకరమని, ఫీజుల ఒత్తిడితో ఇప్పటికే 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ లక్షలాది పేద విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. బకాయిలు వెంటనే చెల్లించకపోతే, మార్చి 16 నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సమయంలో వేలాది మంది విద్యార్థులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# ఓటమి అయినావార్డు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటా.. పాలకుర్తి తిరుపతి..



**పరకాల, వుదయం**

పరకాల మున్సిపల్ పరిధిలోని స్థానిక 20 వ వార్డులో దూదాని జీత్ కౌర్ ఇటీవల అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న 20వ వార్డు కంటెస్టెంట్ కౌన్సిలర్ పాలకుర్తి తిరుపతి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతుగా 25 కిలోల రైస్ బ్యాగ్ ఇచ్చి మనోధైర్యం అందించి ఎప్పుడైనా ఏ ఆపద వచ్చిన అందుబాటులో వుంటా అని భరోసా ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు కూతురు రవి, ఇల్లందుల అశోక్,గాజుల శంకర్, సోదా ప్రమోద్ సిరబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆడబిడ్డలకు మరియు నిరుపేద ఆడబిడ్డలకు శుభవార్త

**భూపాలపల్లి, వుదయం**



పెళ్లి చేసే స్తోమత లేని నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డలకు జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వివాహాలు జరుపబడునని జయశంకర్ ఫౌండేషన్ జిల్లా చైర్మన్ ఆయిల్ మారుతి తెలియజేశారు.నిరుపేద తల్లితండ్రుల ఆడబిడ్డలకు కుల మతాలకు అతీతంగా వారి యొక్క సంప్రదాయం బద్ధంగా వారికీ (18)సంవత్సరాలు నిండి ఉండి వధూవర్ల ఇష్టపూర్వకంగా మరియు వారి పెద్దల సమక్షంలో నిర్ణయించబడిన వివాహాలు మాత్రమే జరిపించబడును. ఈ వివాహంలో వారికీ పుస్తె మట్టలు, బొల్లు, బీరువా,కూలర్, డ్రెస్సింగ్ టేబుల్, డబల్ కాట్ రెడీమేడ్ మంచం, మరియు తదితర సామాను పెట్టబడును, అలాగే ఎవరు లేని అనాథ ఆడబిడ్డలకు కూడా వారి సొంత తల్లి దండ్రులు ఉంటే వారి వివాహం ఎలా జరిపించబడునో అలాగే అన్ని తామే అయ్యి సొంత అన్న లాగా వారి వివాహం అంతా వైభోగంగా జరిపిస్తామని ఈ నూతన వాధువరులకు వచ్చే ఎప్రెల్ నెలలో కాలేశ్వరంలో ఈ వివాహం జరిపిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలియజేసారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8185036527.

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి.. తహసీల్దార్ ముప్పు కృష్ణ

**నల్లబెల్లి, వుదయం:**



విద్యార్థులు చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మేడపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్నామని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమశిక్షణ, సమయపాలన పాటించే వారికే విజయం వరిస్తుందని ఆయన పేర్కొన్నారు.పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా లోకజ్ఞానాన్ని పెంచుకోవాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయి. పేదరికం చదువుకు అడ్డంకి కాదని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాస్త్రీయ పరిజ్ఞానంతోనే సమాజంలో మూఢనమ్మకాలు దూరం..

**నాగర్ కర్నూల్, వుదయం**



నేటి సమాజంలో మూఢనమ్మకాలను ప్రారదోలుటకు శాస్త్రీయ విజ్ఞానమే తోడ్పాటు అవుతుందని ప్రిజం పాఠశాల ప్రిన్సిపాల్ టి. నిరంజన్ అన్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం ప్రిజాం పాఠశాలలో విద్యార్థులలో సృజనాత్మకను వెలికి తీయుటకు వ్యక్తిగతంగా మరియు టీం సభ్యులతో 55 విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.విజ్ఞాన ప్రదర్శనను పాఠశాల విద్యార్థులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ కృష్ణయ్య,వైస్ ప్రిన్సిపాల్ దేవేందర్ ఉపాధ్యాయులు భరత్,వసంత, రాజు, యాద గిరిరావు, సుస్మిత , రామకృష్ణ, సురేష్, పవన్, బలింద్ర నాయక్, సలీం, రామచందర్, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

